# వాస్తవం డెయిలీ.కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఆదివారం 2.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## 4న ప్రధాని ఇల్లు ముట్టడిస్తాం



### మాజీ సీఎం కేజ్రీవాల్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** ఈ-20 పెట్రోల్‌ను కేంద్ర ప్రభుత్వం బలవంతంగా దేశ ప్రజలపై రుద్దతు న్నదని ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ విమర్శించారు. శనివారం ఎక్స్ వేదికగా ఆయన ఈ-20 పెట్రోల్‌పై స్పందించారు. ఈ-20 వల్ల ప్రజల వాహనాలు పాడు వుతున్నాయని, మైలేజీ పడిపో వడంతో పాటు విడిభాగాలు రిపేర్లు వస్తు న్నాయన్నారు. ఇథనాల్ కలిపిన పెట్రోల్ వల్ల సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారని.. అమెరికాతో ట్రేడ్ డీల్ కోసమే ఇథనాల్ పెట్రోల్‌ను తీసుకొచ్చారని.. అం దులో భాగంగానే ఇథనాల్ దిగుమతులు పెరుగుతు న్నాయని కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ-20కి వ్యతిరేకంగా ఆగస్టు 4న లారీలకు వెరవని 100 మందితో ప్రధాని నరేంద్ర మోదీ ఇల్లు ముట్టడిస్తామని చెప్పారు.

### న్యాయమూర్తుల నియామకంలో

# పారదర్శకత లోపిస్తోంది

### కొలీజియం నిర్ణయాలపై సుప్రీంకోర్టు జడ్జి కీలక వ్యాఖ్యలు

న్యాయమూర్తులను నియమించే 'కొలీజియం' వ్యవస్థ నిర్ణయాల్లో పారదర్శకత లోపిస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఆందోళన వ్యక్తం చేశారు. కొలీజియం తీసుకునే నిర్ణయాల వెనుక గల కారణాలను బహిరంగపర చకపోవడం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు. అర్హత లేని వ్యక్తులు న్యాయవ్యవస్థలోకి ప్రవేశించడానికి దారితీస్తుందని ఆయన హెచ్చరిం చారు. శనివారం ఢిల్లీలో విధి థింక్-ట్యాంక్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో జస్టిస్ ఉజ్జల్ భుయాన్ పాల్గొన్నారు.



13లో..

# కార్పొరేట్ చేతుల్లో మీడియా



10లో..

> పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

> యువత ఆలోచనలే మార్పునకు బాట..
> ఢిల్లీలో జెన్ జీ ఆందోళనలే నిదర్శనం

> బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



రానున్న రోజుల్లో యువత ఆలోచనలే మార్పునకు బాట కాబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం 'రాజ్యాంగం - ప్రజాస్వామ్యం - పత్రికా స్వేచ్ఛ' అనే అంశంపై ఓ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ దేశంలో మీడియా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పరిస్థితులు, సోషల్ మీడియా ప్రాధాన్యతపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త తరానికి సమాజంపై ఎకువ కమిట్‌మెంట్ ఉన్నదని, ఢిల్లీలో యువత ఆందోళనలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పుడున్న పిల్లలకు దేశంపై ప్రేమ, పట్టింపు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ అంశంలో జెన్ జీ చేపట్టిన ఆందోళనలను మీడియా పట్టించుకోకున్నా నాన్‌బయాలజిక్ అన్న వారి మెడలను యువత వంచారని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలుగా తాము చేయలేని పనిని దేశ యువతరం చేసి చూపించిందని కొనియాడారు. ప్రభుత్వాలు మీడియా మేనేజ్‌మెంట్ చేస్తే సరిపోతుందని అనుకుంటాయని, కానీ మొన్న ప్రధాని అర్ధరాత్రి ఇన్‌స్టాలో వీడియో పెట్టాల్సిన పరిస్థితిని తెచ్చారని పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఆందోళన వల్ల కేవలం ప్రభుత్వం మాత్రమే వణకలేదని పాలకపక్షంతో అంటకాగిన మీడియాకూ చెమటలు పట్టాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా దెబ్బకు భజన మీడియా బల్బులు ఎగిరి పోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో మీడియా స్వేచ్ఛ పూర్తిగా హరిస్తున్నారని, మీడియా సంస్థలు తమ ఉనికిని కాపాడుకోవడానికి తీవ్రంగా ఊగిసలా డాల్సిన పరిస్థితులు వచ్చాయని కేటీఆర్ తెలిపారు.

# పేపర్ లీకేజీలపై కొరడా

### యాంటీ పేపర్ లీక్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం..చట్టంగా అమలులోకి రానున్న బిల్లు

**ఢిల్లీ:** దేశంలో పేపర్ లీకేజీలను అరికట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ అమెండ్‌మెంట్ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోదించారు. దీంతో ఇకపై ఈ బిల్లు చట్టంగా అమలులోకి రానుంది. 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్, 2026' పేరుతో రూపొందిన ఈ బిల్లును ఈ వారంలోనే పార్లమెంట్ ఆమోదించింది. అటు లోక్‌సభలో చర్చ అనంతరం ఆమోదం పొందగా, మరుసటి రోజు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. దీంతో వెంటనే ఈ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపింది ఇటీవల నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన గురించి తెలిసిందే. ఈ ఉద్యమం నేపథ్యంలో కేంద్రం పేపర్ లీకేజీలను అరికట్టేలా కొత్త బిల్లును తీసుకొచ్చింది. ఇదే అంశంలో 2024లో తెచ్చిన బిల్లుకు సవరణలు తెస్తూ కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లును కాంగ్రెస్ సహా అనేక ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఈ బిల్లు ద్వారా పూర్తిస్థాయిలో పేపర్ లీకేజీలను అరికట్టలేమని ప్రతిపక్షాలు వ్యాఖ్యానించాయి. అయితే, పేపర్ లీకేజీలను అడ్డుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందువల్లే కొత్త బిల్లును రూపొందించామని కేంద్రం సమర్థించుకుంది. కొత్త బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే కఠిన శిక్షలు, జరిమానాలు విధిస్తారు.



### ఈ బిల్లులోని ప్రధానాంశాలివి....

పేపర్ లీకేజీ కేసులను విచారించేందుకు ప్రతి రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తారు. 90 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి, శిక్షలు విధించేలా ఈ కోర్టులు నిరంతరం పని చేస్తాయి. పాత బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే వ్యక్తిగ తంగా రూ.10 లక్షల వరకు జరిమానా విధించేవారు. కొత్త బిల్లు ప్రకారం రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తా రు. ఒకవేళ సంస్థలు, వ్యవస్థీకృతంగా నేరానికి పాల్పడితే రూ.10 కోట్ల వరకు జరి మానా విధిస్తారు. అలాగే, గతంలో గరిష్ఠంగా మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు శిక్ష విధించేవారు. ఇప్పుడు ఐదు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఇంతకుముందు కేంద్ర దర్యాప్తు సంస్థలు పేపర్ లీకేజీ కేసులపై విచారణ జరిపేది. కానీ, ఇకపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంలు ఈ కేసుల్ని విచారి స్తాయి. గతంలో పేపర్ లీకేజీ కేసుల విచారణకు కాల పరి మితి అంటూ లేదు. కొత్త బిల్లు ప్రకారం ఈ కేసుల విచారణ ను రెండు నెలల్లో పూర్తి చేయాలి.

# మీసేవలో చరిత్రాత్మక రికార్డు

### ఒక్కరోజులో 2.20 లక్షల లావాదేవీలు



13లో..

## పోలీస్ ఉద్యోగాలకు 19 నుంచి దరఖాస్తులు

- ఎస్సై పోస్టుకు 750 నుంచి 1500
- కానిస్టేబుల్‌కు 600 నుంచి 1200
- ఫీజు పెంపుపై అభ్యర్థుల్లో ఆందోళన
- ఒక్కొక్కరికి 3 వేలు ఖర్చని ఆవేదన




**హైదరాబాద్, ఆగస్టు 1 :** తెలంగాణలో పోలీసు కొలువుల కోసం సిద్ధపడుతున్న నిరుద్యోగులు ఈనెల 19 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు(టీఎస్‌ఎల్‌పీఆర్బీ) చైర్మన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో పోలీస్, ఎస్పీఎఫ్, ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖల్లో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి సంబంధించి దరఖాస్తు తేదీలను అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 19 ఉదయం 8 గంటల నుంచి సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. నియామక ప్రక్రియ కోసం అభ్యర్థులు ప్రాసెస్ మొత్తానికి కలిపి ఒకేసారి వన్-టైమ్ ఫీజు చెల్లించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పార్ట్-1 నింపే ముందే తమ మొబైల్‌లో ఆధార్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు.

**ఫీజుల వివరాలు ఇలా..**

ఎస్సై స్థాయి పోస్టులైన.. ఎస్సై సివిల్, ఏఆర్, టీజీఎస్పీ, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఎస్పీఎఫ్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, డిప్యూటీ జైలర్ పోస్టులకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రూ. 750గా నిర్ణయించారు. రిజర్వేషన్ వర్తించని ఓసీ, బీసీ అభ్యర్థులు రూ. 1,500 చెల్లించాల్సి ఉంటుంది. ఫింగర్ ప్రింట్స్ (మిగతా 13లో..)

# బొప్పాపూర్‌లో బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణానికి సన్నాహాలు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ నిర్మాణానికి శనివారం అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో సత్తయ్య, గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి స్థలాన్ని పరిశీలించి నిర్మాణ పనులపై అధికారులకు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ, భూగర్భ జలాల పరిరక్షణతో పాటు బోర్‌వెల్‌లలో నీటి మట్టాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల నిర్మాణం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. గ్రామంలో గుర్తించిన ప్రాంతంలో అధికారులు మార్కింగ్ పూర్తి చేశారని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

# ఇంజినీరింగ్ విద్యార్థులకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

## బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్ డిమాండ్



వాస్తవం : కాటారం

తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్' అంటూ తీవ్రంగా అవమానించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. సీఎం చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భం గా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు కష్టపడి చదువుకునే విద్యార్థుల భవిష్యత్తును ప్రోత్సహించాల్సింది పోయి, వారిని నేరస్థులతో పోలుస్తూ వ్యాఖ్యానించడం సీఎంగా ఉన్న వ్యక్తికి తగదన్నారు. రాష్ట్రానికి వెన్నుముకగా నిలిచే విద్యార్థుల గౌరవాన్ని కాపాడాలని, వారి ప్రజాస్వామ్య హక్కు లను కాలరాస్తూ గొంతు నొక్కే ప్రయత్నాలు చేయవద్దని హిత వు పలికారు. రేవంత్‌రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీ సుకోవాలని సూచించారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసు లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యా ర్థులకు అండగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.




# కష్టపడి పండించిన పంటపై డ్రోన్ పిచికారీ

## 35 ఎకరాల్లో సోయా, తోగరి పంట ధ్వంసం?

## మాజీ సర్పంచ్‌పై రైతుల ఆరోపణలు

## పంట నష్టంతో లబోదిబోమంటున్న అన్నదాతలు

## నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్

## పోలీసులకు ఫిర్యాదు చేస్తామని రైతుల హెచ్చరిక





వాస్తవం : బాన్సువాడ

బాన్సువాడ మండలంలోని కాదలాపూర్ శివారులో రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన సోయా, తోగరి పంటలను డ్రోన్ ద్వారా పిచికారీ చేసి పంటలను ధ్వంసం చేశారని మాజీ సర్పంచ్‌పై రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో సుమారు 35 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు. ఇప్పటికే వర్షాభావం, వాతావరణ మార్పులతో పంటలపై ఆందోళనలో ఉన్న రైతులకు, ఏపుగా పెరిగిన పంట ఒక్కసారిగా దెబ్బతినడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబాల జీవనాధారం అయిన పంట నాశనం కావడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, వాస్తవాలు నిర్ధారించాలని రైతులు కోరుతున్నారు. ఒకవేళ నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వకంగా పంట నష్టం జరిగి ఉంటే, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై త్వరలోనే బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు. తమకు న్యాయం జరగకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల డిమాండ్లు పంట నష్టంపై వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు విచారణ చేపట్టాలి. నష్టం జరిగిన విస్తీర్ణాన్ని అధికారికంగా అంచనా వేయాలి. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలి. ఇప్పటికైనా మాజీ సర్పంచ్‌పై సంబంధిత అధికారుల విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# తల్లిపాలే శిశువు ఆరోగ్యానికి బలమైన పునాది

## కలెక్టర్ రాహుల్ శర్మ



వాస్తవం : భూపాలపల్లి

భూపాలపల్లి, ఆగస్టు 1: తల్లి తన బిడ్డకు ఇవ్వగల తొలి కానుక పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడమేనని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించనున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది "సుస్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు -- ఫలితాలను ఇచ్చే చర్యలను మరింత బలోపేతం చేయడం" అనే థీమ్‌తో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని చెప్పారు. అలాగే తల్లి ఆరోగ్య పరిరక్షణలోనూ తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అంగన్‌వాడీ, ఆరోగ్య శాఖల సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాధాన్యాన్ని వివరించాలని ఆదేశించారు. పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడం, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే అందించడం, అనంతరం సమయానుకూలంగా పోషకాహారం అందించేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, డీపీఆర్వో శ్రీనివాస్, పోషణ అభియాన్‌జిల్లాకోఆర్డినేటర్ యోచన తదితరులు పాల్గొన్నారు.

# వాణినికేతన్ హైస్కూల్లో ఘనంగా పోచమ్మ బోనాలు



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పోచమ్మ చిత్రపటం వద్ద శనివారం పూజలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి వచ్చిన విద్యార్థినిలు పోచమ్మ బోనాలు ఎత్తుకున్నారు. డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాల మధ్య బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పోచమ్మ ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను పాఠశాలలో నిర్వహించడం గర్వకారణం అన్నారు. పిల్లలకు చదువుతోపాటు సాంప్రదాయాలు, ఆచారాలపై అవగాహన కల్పించాలని లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. బోనాల పండుగ ఐక్యమత్యానికి, సంస్కృతికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయనీలు సుమంగళి, శోభ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, శమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, స్వాతి, రేణుక, సునీత, ఉష, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10, జైల్ భరోని విజయవంతం చేయండి

వాస్తవం : చెన్నూర్ అర్సి

చెన్నూరు మండలంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10 జైలు భరో విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సదస్సులో బోడంకి చందు రైతు సంఘం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ భారత వ్యవసాయ రంగంలోకి కేంద్ర బిజెపి ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని, జీరో సుంకాలతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీస్తున్నారని, కార్మిక వర్గం స్వాతంత్రం రాక ముందే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దుచేసి దేశంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు లాభాలను చేకూర్చడం కోసం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారు.కేంద్రంలో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో ఉన్నప్పుడు వామపక్షాల పోరాట ఫలితంగా"మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటి చట్టం"అమలు చేయబడ్డది. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి దీని స్థానంలో"వికసిత్ భారత్ గ్రామ్, జీ"(వి బి జి,రామ్ జీ) మార్పు చేయడమే కాక, రాష్ట్రాల వాటా 10, శాతం నుండి,40 శాతం నిధులను భరించాలని రాష్ట్రాల మీద భారం రుద్దాలని,కేంద్ర ప్రభుత్వం ఇదే అదునుగా భావించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వత్తాసు పలుకుతా ఉంది. అందులో భాగంగా 10 గంటల జి ఓ. తీసుకొచ్చింది ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి ఈ నెల ఆగస్టు 10, తేదీన జైల్ బరో కార్యక్రమానికి పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు రైతులు ,కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమారాణి, కరింభీ సిఐటియు నాయకురాలు, కృష్ణమాచారి, సమ్మక్క వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్మిక సంఘాల నాయకులు యామిని, మల్లికార్జున్, గట్టక్క, మౌనిక, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు



# స్నేహితుని జ్ఞాపకార్థం స్కూలు బ్యాగుల పంపిణీ

వాస్తవం : మోత్కూర్

మరణించిన తన స్నేహితుడి జ్ఞాపకార్థం తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని మోత్కూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ప్రశంసించారు.శనివారం మోత్కూరు మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 2014-15 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి రాపోలు శ్రీకాంత్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆ బ్యాచ్ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలోని 65 మందికి బ్యాగులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ రమావిజయ్ రెడ్డి ఉప సర్పంచ్ దండబోయిన సత్తయ్య పూర్వ ప్రధానోపాధ్యాయులు ఆకవరం వల్లభాయ్, ధర్మారపు వెంకటయ్య ఉప్పలయ్య విద్యా కమిటీ చైర్మన్ కురుమేటి అనిత ఉపాధ్యాయులు లింగమల్లు వెంకటేశ్వర్లు దర్శనం వెంకన్న తిరుపతి మల్లయ్య యాదయ్య స్నేహితులు ఉయ్యాల సతీష్ సాయికిరణ్ శివ సందీప్ తాళ్ల పెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# డయాగ్నస్టిక్ స్కానింగ్ సెంటర్ల తనిఖీలు

వాస్తవం : వేములవాడ

వేములవాడలో ప్రైవేట్ ఆసుపత్రులు, దయాగ్నస్టిక్ స్కానింగ్ సెంటర్లను శనివారం రాజన్న సిరిసిల్లజిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్బ్రెడ్ తనిఖెళ్లి నిర్వహించారు.వేములవాడ పట్టణంలోని పలు ఆసుపత్రులను. దయాగ్నస్టిక్ స్కానింగ్ సెంటర్ లను తనిఖీలు నిర్వహించారు.ఇందులో హాస్పిటల్ లో వారు అందించే సేవలకు తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా ప్రదర్శించాలని అంతేకాకుండా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రముగా వుండాలని , ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, బయో మెడికల్ వేస్ట్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్ లు, ఆసుపత్రి లో పనిచేసే డాక్టర్లు పేర్లను బోర్డు పైన ప్రదర్శించాలని, సిబ్బంది కి సంభందించిన సర్టిఫికెట్ లను విధిగా తనికి అధికారులకు చూపించాలని ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని సూచించారు.స్కానింగ్ సెంటర్లలో గర్భిణులకు సేవలు అందించే సమయంలో గర్భ నిర్ధారణ చట్టం నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం పూర్తిగా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. సంబంధిత రికార్డులు పూర్తిస్థాయిలో నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పెరు కొంటూ, అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ ఎఫ్ ఏరోజువి ఆ రోజే ఆన్ లైన్ చేయాలని, ఆన్ లైన్ చేసిన అన్ని ఫారం ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు.రెండు దయాగ్నస్టిక్ సెంటర్ లు అనుమతులు లేకుండా నడుపుతున్న వాటిని గుర్తించి వారికి నోటీసులు జారీ చేశారు.ఈ తనికీల కార్యక్రమంలో సెక్షన్ ఇంచార్జి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ మె డో స్ ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేసిన అల్వీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్




వాస్తవం : శేర్లింగంపల్లి

నవ్య (ఐక్యత) జంక్షన్ వద్ద గ్రీన్ మెడోస్ కాలనీ వైపు వెళ్లే వాహనదారుల సౌకర్యార్థం మరియు ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటును చేయడం జరిగింది. అలాగే బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట్ వైపు వెళ్లే వాహనాల రాకపోకలు సులభంగా సాగేందుకు ట్రాఫిక్ కోన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా, బీరంగూడ నుండి లింగంపల్లి వైపు వచ్చి అశోక్‌నగర్--పటాన్‌చెరు రోడ్ వైపు వెళ్లే వాహనాల ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ట్రయల్ ప్రాతిపదికన ట్రాఫిక్ కోన్స్ మరియు బ్యారికేడ్లు ఏర్పాటు చేసి యూ-టర్న్‌ను కల్పించడం జరిగింది.

# ఆదర్శ మారుతి సుజుకి అరేనాలో కొత్త బ్రెజా మోడల్ ఆవిష్కరణ



వాస్తవం : భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆదర్శ మారుతి సుజుకి అరేనా షోరూంలో శనివారం కొత్త బ్రెజా మోడల్ కారును జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు డీటీఓకు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కొత్త బ్రెజా మోడల్‌ను ప్రారంభించారు. కొత్త బ్రెజా మోడల్‌లోని ప్రత్యేకతలను డీటీఓ శ్రీనివాస్ పరిశీలించి, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలతో ఈ వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినందుకు సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ క్లస్టర్ జనరల్ మేనేజర్ కె.ఎస్. కళ్యాణ్, భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ ఆకుల మహేందర్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# మోత్కూర్ మండలం దత్తప్పగూడెంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ



వాస్తవం : మోత్కూర్

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గుండు. యాదగిరి గౌడ్ మాట్లాడుతూ పచ్చదనం పెంపకంలో పర్యావరణం పరిరక్షణ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సురక్షించాలని పిలుపునిచ్చారు గ్రామాన్ని హరిత వనముగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

వాస్తవం



# గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి

**ప్రజలకు మరింత చేరువగా పోలీస్ విధులు ఉండాలి**

**మత్తు పదార్థాలు, సైబర్ నేరాల నివారణకు గ్రామీణ యువతలో చైతన్యం పెంపొందించాలి**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

వాస్తవం : వేములవాడ

నేరాల నియంత్రణే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా విధులు నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులకు సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను శనివారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ ను పరిశీలించి అభినందించారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి,






ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు.కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, విపివోలు గ్రామాల్లో పర్యటిస్తూ ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం చేరేలా సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.బ్లూ కోల్ట్, పెట్రోకార్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు , సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకట్రాజం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్ల హేతబద్ధీకరణ

**ఎస్ఐఆర్ గడువు ఈ నెల 10 వరకు పొడిగింపు**

**ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతబద్ధీకరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల  జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.పోలింగ్ స్టేషన్ ల హేతబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించారు.పోలింగ్ స్టేషన్ ల హేతబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్, ఓటర్ల నమోదు, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు.జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల పరిధిలో మొత్తం 549 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని కలెక్టర్ తెలిపా



రు.ఇందులో వేములవాడ నియోజకవర్గంలో 262, సిరిసిల్ల నియోజకవర్గంలో 287 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని వివరించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు లేవని తెలిపారు.ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 10వ తేదీ వరకు ఎన్నికల సంఘం పొడిగించిందని, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, ఇప్పటికే జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ 87.42 శాతం పూర్తయిందని వివరించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందని, అదే రోజు నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు కలెక్టర్ వివరించారు. క్లెయిమ్స్, అభ్యంతరాలపై నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని, అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు.ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదై ఉండరాదని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు ఫారం-6 ద్వారా, అదే నియోజకవర్గం లేదా ఇతర నియోజకవర్గానికి ఓటును బదిలీ (షిఫ్టింగ్) చేసుకోవాలనుకునే వారు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆగస్టు 17వ తేదీ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఈ దరఖాస్తులను సమర్పించవచ్చని అన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకారం అందించాలని అన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓ లు శ్రీధర్ బాబు, కె ఎస్ బి కుమారి, పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ విభాగం నాయబ్ తహసీల్దార్ రెహమాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# నందిమేడారం జడ్పీహెచ్ఎస్‌లో న్యాయ అవగాహన సదస్సు

**విద్యార్థులు రాజ్యాంగ విలువలు అలవరచుకోవాలి**

**జ్యుడీషియల్  మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కం జూనియర్ సివిల్ జడ్జి  శ్రీమట్ట సరిత**

వాస్తవం : ధర్మారం

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారం జడ్పీ హైస్కూల్‌లో శనివారం రోజున నిర్వహించిన లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కం జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శ్రీమట్ట సరిత  ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారు రాజ్యాంగ విలువలు, ప్రాథమిక విధులను తెలుసుకొని వాటిని జీవితంలో ఆచరించాలని సూచించారు. బాలల హక్కులు, బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలలపై లైంగిక వేధింపులు మరియు  (పోక్సో )చట్టంపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని తెలిపారు.ప్రస్తుతం యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి తీవ్రమైన



ముప్పుగా మారుతోందని పేర్కొంటూ, విద్యార్థులు అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు.అలాగే సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఎలాంటి సైబర్ మోసాలకు గురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత న్యాయ సహాయం  (లీగల్ ఆడ్ )సేవలను అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా న్యాయ సేవా సంస్థలు పనిచేస్తున్నాయని వివరించారు. చట్టాలపై అవగాహనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవరచుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.  అదేవిధంగా ధర్మారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం ప్రవీణ్ కుమార్  మాదకద్రవ్యాల వాడకం,  సైబర్ నేరాలు, పోక్ సో ఆక్ట్ గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నంది మేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆకారి రాజేశం,ట్రెజరర్ నూనె సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ భీమారపు సంపత్, న్యాయవాదులు రావుల రజిత, బల్ల సరిత, సీనియర్ న్యాయవాది అల్లా వినోద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శ్రీ కే వసంత ఉపాధ్యాని,ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ముగిసిన వరుణయాగ మహోత్సవాలు



వాస్తవం : వేములవాడ

దక్షిణ కాశీగా పేరుగాంచిన సుప్రసిద్ధి వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయ మైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోకకళ్యాణార్థం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని సంకల్పిస్తు నిర్వహించిన మూడు రోజుల వరుణయాగ మహోత్సవాలు శనివారం పూర్ణాహుతితో ఘనంగా ముగిసాయి.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిర్ణయం మేరకు దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాలనుసారం రాష్ట్రంలో నెలకొన్న అనావృష్టి పరిస్థితులు తొలగి, ప్రజలు సుఖశాంతులతో, పంటలు సమృద్ధిగా పండేలా, సకాలంలో వర్షాలు కురవాలని సంకల్పించి మూడు రోజుల పాటు నిర్వహించారు.మహోత్సవాల్లో భాగంగా ఋష్య శృంగ మహర్షి ప్రతిష్ఠ, దేవతా పూజలు, గౌరీ పూజ, విశ్వ శాంతి కార్యక్రమాలు, వాస్తు హోమం, నవగ్రహ హోమం, పరివార దేవతా హోమం, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, ఇంద్రాది దేవతల జపాలు, హవనాలు, శ్రీ భీమేశ్వర స్వామి వారికి సంతత ధారాభిషేకం తదితర వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అదేవిధంగా ప్రధాన దేవత శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం వరుణ పర్జన్య దీపారాధనతో పాటు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.చివరి రోజుగా మూలమంత్ర హోమం, ఇతర వైదిక క్రతువులు పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం 108 కలశాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి స్వామివారికి మహామంగళహారతి సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి మాట్లాడుతూ.... భగవంతుని అనుగ్రహంతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, వ్యవసాయం సమృద్ధిగా సాగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ జయకుమారి,పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ,ఆలయ అర్చకులు,వేద పండితులు,ఆలయ అధికారులు,ఉద్యోగులు,భక్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కార్పొరేటర్ నెలకంటి రాము

వాస్తవం : గోదావరిఖని

38వ డివిజన్ హనుమాన్ నగర్ వాస్తవ్యులు సొల్లు సుధాకర్ గారు అకాల మరణం చెందడంతో వారికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించిన కార్పొరేటర్ నెలకంటి రాము శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారికి 5000 రూపాయలు మరియు 50.ఖ+ల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు పిల్లల చదువుల కొరకు సహాయ సహకారాలు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహాయంతో అన్ని విధాలుగా వారికి అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పంజాల ఆంజనేయులు బేద శంకర్ చెనోజు నారాయణ చారి దాసరి దుర్గరాజు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం



వాస్తవం: సిరిసిల్ల

హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ కి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే శనివారం స్వాగతం పలికారు.జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల, వేములవాడ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి లక్ష్మణాచారి, అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి జి మేఘన, ఆర్ డిఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి చారి, తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.




# తిరుమలగిరి మండలానికి ఫైర్ స్టేషన్ తప్పనిసరి



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం నాలుగు జిల్లాలను కలిపే కూడలి, 2 జాతీయ రహదారులు కల్గిన ప్రాంతం. వ్యవసాయం, వాణిజ్య సముదాయం. వేలమంది విద్యార్థుల భవిష్యత్తు కు బాటలు వేసే 10 ప్రభుత్వ – ప్రయివేట్ పాఠశాలలు, 5 ప్రయివేట్ జూనియర్, 2 డిగ్రీ, 1 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలు, స్థానిక మరియు వలస కూలీలకు జీవనోపాధిని కలిగిస్తున్న 1 వ్యవసాయ మార్కెట్, 3 పత్తి మిల్లులు, 10 చిన్నా- పెద్ద రైస్ మిల్లులు. పేద – ధనిక అనే తేడాలేకుండా ప్రజల ఆరోగ్య రక్షణకై 10 ప్రభుత్వ – ప్రయివేట్ దావఖానాలు. ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చే 2 సినిమా థియేటర్ లు. నిత్యం రాకపోకలు సాగించే వేలాదిమందికి ఆకలి దూపలు తీరుస్తున్న 15 హోటళ్ళు. 10 ప్రభుత్వ – ప్రయివేట్ బ్యాంకులు, 4 దాబాలు, 2 రెస్టారెంట్లు, 4 వైన్స్ లు, కిరాణా, ఎరువులు, బట్టలు, బేకరీలు, మెడికల్ షాపులు ఇలా చెప్పుకుంటూపోతే రోజుకు సుమారు రెండుకోట్ల రూపాయల వరకు చేతులు మారే వాణిజ్య సంపద కల్గిన ప్రాంతం తిరుమలగిరి.ఇంతటి వాణిజ్య వ్యాపార సంపద కల్గిన తిరుమలగిరికి అగ్నిమాపక కేంద్రం తప్పనిసరి.పైన ప్రస్థావించినవన్నీ ఫైర్ సేఫ్టీ పరిధిలోనికి వచ్చేవే. అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. ఇటీవల కాలం లో రైతులు వరి కొయ్యలకు నిప్పంటిస్తే లక్షల్లో ఆస్తి నష్టం జరిగింది.ఈ ప్రాంతంలో పొరపాటున అగ్నిప్రమాదాలు జరిగితే నష్టం ఊహకందనిది.ఫైర్ స్టేషన్ కు అన్ని విధాలుగా అర్హత గల ప్రాంతం తిరుమలగిరి మాత్రమేనని మేధావివర్గం అభిప్రాయం.ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు మండలకేంద్రం లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆనుకుని సర్వే నెంబర్ 381లో పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం పేరిట నిరూపయోగంగా పడివున్న ప్రభుత్వ భూమి ఉన్నది. అంతేకాకుండా రహదారికి వంద మీటర్ల దూరం, ముప్పై ఫీట్ల రోడ్డు కూడా ఉంది. 24 గంటలు నీటివసతి అందించే అమృత్ ఓవర్ హెడ్ ట్యాంక్ కూడా ఇక్కడే ఉండడం కలిసొచ్చే అంశం. తిరుమలగిరి మండలకేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ఒక్క తిరుమలగిరి ప్రాంతానికే పరిమితం కాకుండా చుట్టుపక్కల మూడు నాలుగు మండలాలకు ఉపయోగపడుతుంది.ఇకపోతే.! ఫైర్ స్టేషన్ తిరుమలగిరిలో కాదు తుంగతుర్తిలో ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే సిఫార్సు చేసినట్టు వస్తున్న పుకార్లకు ముగింపు పలుకుతూ సంబంధిత అధికారులు పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, పైరవీలకు తావివ్వకుండా తిరుమలగిరి లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.అసలు ఫైర్ స్టేషన్ కు ఉండవల్సిన నిబంధనలు ఏమిటో చూద్దాం.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఫైర్ సర్వీస్ మాన్యువల్ నిబంధనల ప్రకారం ఒక చిన్న మున్సిపాలిటీ లేదా నియోజకవర్గ కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి కనీసం 1 నుండి 2 ఎకరాల స్థలం అవసరమవుతుంది.అయితే.! స్థల లభ్యత తక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాలలో కేవలం ఫైర్ స్టేషన్ భవనం మరియు వాహనాల పార్కింగ్ కొరకు కనీసం అర ఎకరము లేదా 2,420 చదరపు గజముల స్థలం ఖచ్చితంగా ఉండాలి.ఈ స్థలాన్ని 1 లేదా 2 ఫైర్ ఇంజన్లు నిలుపుటకు, వాటర్ ట్యాంకర్లు నిలపడానికి, అవి వేగంగా రోడ్డుపైకి రావడానికి తగినంత స్థలం, కంట్రోల్ రూమ్, ఆఫీస్ రూమ్, వైర్‌లెస్ కమ్యూనికేషన్ రూమ్, అత్యవసర సమయాల్లో 24 గంటలు అందుబాటులో సిబ్బంది విశ్రాంతి గదులు, క్వార్టర్స్ నిర్మిస్తారు. అంతేకాకుండా అగ్నిమాపక సిబ్బంది రోజువారీ ప్రాక్టీస్ లో భాగంగా నిచ్చెనలు వేయడం, పైపులు అమర్చడం వంటి సాధనల కోసం ఖాళీ గ్రౌండ్ అవసరం. ఫైర్ ఇంజన్లలో నీరు నింపడానికి కనీసం 50,000 లీటర్ల సామర్థ్యం గల పెద్ద భూగర్భ నీటి ట్యాంక్, వాహనాలు సులభంగా మలుపు తిరుగుటకు ఫైర్ స్టేషన్ ముందు కనీసం 12 మీటర్లు వెడల్పు గల రోడ్డు ఉండాలి. ముఖ్యంగా పట్టణంలోని ఏ ప్రాంతానికైనా అగ్నిమాపక వాహనం 3 నుండి 5 నిమిషాల్లో చేరుకునేలా ప్రధాన కూడలికి దగ్గరగా ఫైర్ స్టేషన్ ఉండాలి.ఈ విషయం పై నాయకులు, మేధావులు తమ గొప్పలకోసం పైరవీలు చేసి కనీస వసతులు లేని ప్రాంతంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు పంతం పడితే కనీసం అగ్నిమాపక వాహనం మెయిన్ రోడ్డుమీదికి రావడానికే అరగంట సమయం పడితే జరిగే నష్టం మీ ఊహకే.ఏ ఒక్కరిద్దరి స్వార్థం వల్లనో కోట్ల రూపాయల ఆస్తి, ప్రాణ నష్టాలకు కారణమవకండి.ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు పూర్తి స్వేచ్ఛను అధికారుల వదిలేయడం సమంజసం.

వాస్తవం



# జావెలిన్ త్రోలో ప్రథమ స్థానం సాధించిన బానోత్ నరేష్



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాజన్న సిరిసిల్లలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ -- 2026లో బానోత్ నరేష్ విశేష ప్రతిభ కనబరిచారు. బీజేఆర్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్లలో బి.ఎస్‌సి. (ఆనర్స్) అగ్రికల్చర్ చివరి సంవత్సరం చదువుతున్న బానోత్ నరేష్, మెన్స్ విభాగంలో జరిగిన జావెలిన్ త్రో పోటీలో పాల్గొని ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయిలో తన అత్యుత్తమ ప్రతిభతో 2026 రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 7న హనుమకొండలో జరగనున్నాయి. ఈ విజయానికి గుర్తింపుగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల వారు మెరిట్ సర్టిఫికేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బీజేఆర్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల యాజమాన్యం, బోధన సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది బానోత్ నరేష్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాల, జిల్లా, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని తమ శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టు పరిశ్రమ రైతులకు న్యాయం చెయ్యాలి

**ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేక శేఖర్**



వాస్తవం : చెన్నూరు ఆర్సీ

కోటపల్లి మండలం కావలి కొత్తపల్లి గ్రామంలో పట్టు పరిశ్రమ శాఖ రైతులు 1950 నుండి నేటికీ జీవన ఆధారంగా బ్రతుకుతున్నారు ఇప్పటివరకు పట్టుపురుగుల రైతులు ఎక్కడ కూడా పోడు వ్యవసాయం గాని జంగల్ను కానీ నాశనం చేయకుండా చట్టం కాపాడుకుంటూ క్రాప్ తీసుకుంటూ జీవనాధారం పొందుతున్నారు గత సంవత్సరం నుండి ఫారెస్ట్ అధికారులు పర్మిషన్ లేదు అంటూ రైతుల పంటను దులిపేస్తూ అలా నిబ్బందులకు గురిచేస్తున్నారు వాళ్ళు నిజంగా చెట్లని నాశనం చేయాలనుకుంటే పోడు వ్యవసాయం చేసుకొని పంటలు పండించుకుని బ్రతికేవారు చెట్లను కాపాడుతూ జీవనా ధారం పొందుతుంది రైతులపై అలా చెట్లను నాశనం చేసి ఇబ్బందులకు గురి చేయాల నుకుంటే 2006 అటవీ హక్కుల చట్టం వచ్చినప్పుడు ఇదే రైతులు చెట్లను నరికేసి పోడు వ్యవసాయం చేసుకునేవారు అలా చేయకుండా మా జీవనాధారం దెబ్బతింటదని చెట్లను కాపాడుకుంటూ పట్టు పురుగులు పెంచుకుంటూ కలపేతర అటవీ ఫలసా యాలపై ఆధారపడి బతుకుతున్నారు. అలాంటి రైతులపై అమానుష దాడి వాళ్ళ పంటలు నాశనం చేయడం అనేది ఇది చాలా విరుద్ధమనిపిస్తుంది తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆదివాసులకు తగు న్యాయం చేయాలని కోరుతున్నాం అని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేక శేఖర్ తెలిపారు.

# సర్పంచ్‌కు ఓటు వెయ్యలేదనే కక్షతో ఇల్లు కూల్చివేత బెదిరింపు

వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం హండే కేలూర్ గ్రామంలో శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో సర్పంచు ఓటు వేయలేదనే కక్షతో తన ఇంటిని కూల్చివేస్తామని బెదిరిస్తున్నారంటూ ఓ మహిళ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నాకు దిగింది. బాధితురాలి వివరాల ప్రకారం... ఆమె గత 25 సంవత్సరాలుగా కేటాయించిన స్థలంలో ప్రభుత్వం నివాసముంటోంది. అదే స్థలంలో ఆమె ఇంటి పక్కన మరికొందరు కూడా నివసిస్తున్నారు. ఎన్నికల్లో సర్పంచ్కు ఓటు వేసిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, కేవలం తాను ఓటు వేయలేదనే కక్షతో తన ఇంటిని మాత్రమే కూల్చివేస్తామని బెదిరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. "దశాబ్దాల కష్టార్జితమైన ఇంటిని కూల్చివేస్తే చావే దిక్కు. న్యాయం జరగకపోతే పంచాయతీ ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటా" అంటూ ఆమె రోదించడంతో గ్రామంలో కలకలం రేగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున పంచాయతీ కార్యాలయం ముందు చేరుకున్నారు బాధితురాలు మ



ద్దతుగా నిరసన వ్యక్తం చేశారు నిరుపేద మహిళపై రాజకీయం రక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆమెకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం మద్నూర్ ఎంపీడీవో సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ నిర్మాణాలు ఎవ్వరు చేపట్టిన వారికి నోటీసులు ఇచ్చి అక్రమ కట్టడాలపై కొరడ జూలూపిస్తామని అయినా స్పష్టం చెప్పడంతో ధర్నా విరమించారు.

# నిరుపేద విద్యార్థులకు చేయూత

**గ్రేస్ సర్వీస్ సొసైటీ నుండి 115 మందికి విద్యా సామగ్రి**

**సింగసముద్రం చైల్డ్ కేర్ కేంద్రంలో సేవా కార్యక్రమం**

**స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, పలకల పంపిణీ**

వాస్తవం : చర్ల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సింగసముద్రం గ్రామంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని జి.ఎస్.ఎస్ చైల్డ్ కేర్ కేంద్రంలో చదువుతున్న 115 మంది నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ మరియు పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గ్రేస్ సర్వీస్ సొసైటీ నిర్వహిస్తున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, చైల్డ్ కేర్ సెంటర్ ఇన్‌చార్జ్ పూజారి లక్ష్మీ నారాయణ, చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది, సంస్థ సిబ్బంది మరియు



తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుపై ఆసక్తి పెరుగుతుందని, డ్రాప్ అవుట్స్ తగ్గుతాయని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీని వారు ప్రత్యేకంగా అభినందించారు. బ్యాగులు, పుస్తకాలు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. తమ చదువుకు సహకరించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# బోనాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి కోసం చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

వాస్తవం : చేవెళ్ళ

మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెల్లగూడ మచ్చ వెంకటే శ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బోనాల ఉత్సవాల సంద ర్భంగా ఆలయాల అభివృద్ధి కొరకు చెక్కుల పంపిణీ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పాల్గొని ఆలయాల అభివృద్ధి కోసం 33 చెక్కులను అర్చకులు, ఆలయ కమిటీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆ ర్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, అన్ని మతాల పండుగలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. బతుకమ్మ, బోనాలు వంటి తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగల ను అధికారికంగా నిర్వహించి ప్రపంచానికి తెలంగాణ ప్రత్యే కతను చాటారని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధికి నిధు లు విడుదల చేయడం, కొత్తగా ఏర్పడిన ఆలయాలకు కూడా సహాయం అందించేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఆధ్యాత్మిక రంగానికి విశేష ప్రోత్సాహం అందించారని తెలిపారు. అలాగే రంజాన్ సందర్భంగా రంజాన్ తోఫా, క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. అంతేకాకుండా, బోనాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి నిధుల కోసం కొత్తగా దరఖాస్తు (అర్జీ) చేసుకున్న అర్హులైన వారంద రికీ కూడా ఇలాంటి చెక్కులను ప్రభుత్వం త్వరితగతిన అం దజేయాలని ఆమె





కోరారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొన సాగాలని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించ డం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బోనాల పర్వదిన సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత కలలు నెరవేరాలని, ప్రతి కుటుం బంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మహేందర్ రెడ్డి, భీమిడి జం గారెడ్డి, సంరెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరు లు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు వినతి

వాస్తవం : అడ్డగూడూరు

ఏపీవో, టి ఏ, సి ఓ లు జేఏసీ ఏర్పాటు చేసుకుని చేస్తున్న నిరసన కార్యక్రమాలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ... మండలంలోని ఏపీవో, టి ఏ, సి ఓ ల జేఏసీ చేస్తున్న నిరసన కార్యక్రమాలకు అడ్డగూడూరు మండల ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మేము అందరం విధుల్లోనే కొనసాగుతున్నామని,ఏపీవో, టి ఏ, సి ఓలు ఫీల్డ్ అసిస్టెంట్లకు సహకరించడం లేదని పేర్కొన్నారు. విబి రామ్ జి లాగిన్ పాస్వర్డ్ లు సి ఓ లు మార్పులు చేస్తున్నారని, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, ఇందిరమ్మ ఇండ్లు, తదితర పనులు చేయవలసి ఉందని, ఎల్ ని నో ప్రభావంతో రైతులు,



కూలీలు ఉపాధి హామీ పనులకు రావడానికి సిద్ధంగా ఉన్నారని, విబి రామ్ జి లాగిన్ పాస్వర్డ్ లు తెలిపి పనులు కొనసాగించాలని ఎంపీడీవో శంకరయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఆంజనేయులు,సుధీర్ కుమార్,ఉప్పల్ రెడ్డి, శ్రీశైలం, ఉప్పలయ్య, శివయ్య తదితరులు ఉన్నారు.

# సర్ పూర్తి చేసినందుకు సత్కారం



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

చెన్నూర్ పట్టణంలో 186,191,192,194వ పోలింగ్ బూతు పరిధిలో 100% పూర్తి చేసుకున్న సందర్భంగా బి ఎల్ ఓ గడ్డం మమత, చకిన అనూషతోట లావణ్య, ఎస్.కె. రజియ సుల్తానా కి బి ఎల్ ఎ గుండేటి మధు, సయ్యద్ సాహిర్, ఎండి.వసీం, ఎండి సుల్తాన్ కి, చె న్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట్య నాయక్ పుల్లూరి లక్ష్మ ణ్ డిసిసి మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ , చెన్నూర్ బ్లాక్ ఇన్చార్జ్ చెన్నూరు మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్ మరియు మూడో వార్డ్ కౌన్సిలర్ అంబటి శంకర్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది.పాల్గొన్న ఇత ర ముఖ్య నాయకులు పాతర్ల నాగరాజు, చెన్నూరి రాజేష్‌సుశీల్, ఖలీల్ లింగంపల్లి మహేష్ చెన్నూర్ టౌన్ కన్వీనర్ యూత్ కాంగ్రెస్ చెన్నూర్ మండల వైస్ ప్రెసిడెంట్ కొండు వెంకటేష్ చెన్నూర్ మండల ఇన్చార్జ్, డిసిసి సెక్రటరీ బాపగౌడ్‌లి చెన్నూరు మండల అధ్యక్షుడు కాట్రాల మల్లయ్యకోటపల్లి మండల అధ్యక్షులు ఇబ్రహీం షరీఫ్, దాసరి కమలాకర్, ఎండి అయూబ్ , చింతకింది ప్రశాంత్, అంబటి మహేందర్ , జాడి శ్రవణ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వట్టుపల్లి పోలీస్ స్టేషన్‌పై గ్రామస్తుల దాడి

## స్టేషన్లోఫర్నిచర్ ధ్వంసం

వాస్తవం : అందోల్

అందోల్ నియోజకవర్గం లోని వట్పల్లి పోలీస్ స్టేషన్లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసుల నిర్లక్ష్య వైఖరికి ఆగ్రహం వ్యక్తం చేస్తూ దరఖాస్తు పల్లి గ్రామస్తులు వట్పల్లి పోలీస్ స్టేషన్ పై దాడికి పాల్పడ్డారు . ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వట్పల్లి పోటీషన్ పరిధిలో ఓ దాబాలో పనిచేస్తున్న దరఖాస్తు పల్లి గ్రామానికి చెందిన బీరప్ప 22, అనే యువకుడు స్థానికంగా ఉన్న చెట్టుకు ఉరివేసు కొని అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు మృతుని కుటుంబ సభ్యులకు ఏలాంటి సమాచారం అందించకుండానే హుటాహుటిన మృతదేహాన్ని చెట్టుపై నుంచి కిందకి దించారు. కుటుంబీకులకు చెప్పకుండా ఎటువంటి పంచనామా లేకుండా మృతదేహాన్ని ఎలా కిందకు దించుతారని మృతుని బంధువులు ,గ్రామస్తులు, వట్టిపల్లి పొలిటిషన్



వద్ద కు చేరుకొని పోలీసులతో వాగ్వాదానికి దిగారు . ఈ క్రమంలో పరిస్థితి చేయి దాటి పోవడంతో ఆగ్ర హమ్ మెల్లగక్కిన ఆందోళన కారు పోలీస్ స్టేషన్ పై దాడికి తెగబడ్డారు. పోలీస్ స్టేషన్ అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త నెలకొంది. ఘటన స్థలంలో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీస్ ఉన్న తాధికారులు అతను బలగాలను మోహరించారు.

# మహారాజపేట్ 2వ వార్డులో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



వాస్తవం : చేవెళ్ల

మహారాజపేట గ్రామంలోని 2వ వార్డు ప్రభుత్వ పాఠశాల సమీపంలో 10 కేవీ టూ 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత నర్సింహాచారి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2వ వార్డు సభ్యుడు హరి ముదిరాజ్ మాట్లాడుతూ, తమ వార్డులో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో చాలాకాలంగా ఉన్న తక్కువ వోల్టేజ్, విద్యుత్ అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే పోచారం

## శ్రీనివాస్ రెడ్డి

## డిజిటల్ క్లాసులకు శ్రీకారం

## నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

వాస్తవం : బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సందర్శించి డిజిటల్ క్లాసులను ప్రారంభించారు. అనంతరం కళాశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.....డిజిటల్ విద్యతో విద్యార్థులకు మరింత ప్రయోజనం....ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకమైందని, డిజిటల్ క్లాసులు విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా దోహదపడతాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఆధునిక సదుపాయాలను కల్పిస్తోందని పేర్కొన్నారు.విద్యే భవిష్యత్తుకు బాట విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యే జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి అని, ప్రతి విద్యార్థి లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని సూచించారు. సమయపాలన, క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవం ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకుని ప్రతి అంశాన్ని లోతుగా అర్థం చేసుకోవాలని, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచి




ంచారు.ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థిని కృతజ్ఞతలు..వెంకటాపూర్ తండాకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని లక్ష్మీ మాట్లాడుతూ, గత ఏడాది హాస్టల్ నుంచి కళాశాలకు రాకపోకల్లో ఎదురైన ఇబ్బందులను గుర్తించి వెంటనే ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల వంటి విద్యాసంస్థలను ఏర్పాటు చేసి బాన్సువాడను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పలువురు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సలాం, కాలేజీ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, బోధన సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190


మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618816110

# రైతుల వరి ధాన్యం డబ్బుల కోసం బిజెపి ఆందోళన



### వరి ధాన్యం రోడ్డుపై పోసి నిరసన
### నేతలు అరెస్టు... బిజెపి నాయకుడికి అస్వస్థత
### సిఐ పై డిఎస్పికి ఫిర్యాదు

వాస్తవం: వేములవాడ (ఆర్ సి ఇంఛార్జి)

వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం మర్రిపల్లి నూకలమర్రి గ్రామాల రైతులకు ప్రభుత్వం బకాయి ఉన్న ధాన్యం కొనుగోలు డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి నాయకులు చేసిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు చోటు చేసుకుంది రైతుల వరి ధాన్య కొనుగోలు కుంభకోణం జరిగిన వేల ఇప్పటివరకు రైతులకు రావాల్సిన బకాయిలు రైతులకు ఖాతాలో జమ కాకపోవడంతో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద వరి ధాన్యం పోసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరడంతో ప్రాంతమంతా కూడా ట్రాఫిక్ తో స్తంభించిపోయింది. శాంతి భద్రతల దృశ్య నిరసనకారులను నాయకులను కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో తరలించారు. ఆందోళన చేస్తున్న క్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్‌కు గాయాలవడంతో సమీప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డి గోపి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పద్ధతిలో రైతుల తరఫున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించిన బీజేపీ నాయకులపై పోలీసులు అనవసరంగా బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా పోలీసుల అతి ఉత్సాహాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ పోలీసులు వ్యవహరించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రైతుల సమస్యలను ప్రస్తావించిన బీజేపీ నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీజేపీ మండిపడింది. తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు తమ కష్టార్జిత పంటను విక్రయించి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ధాన్యం డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ఖాతాల్లో బకాయి మొత్తాలను జమ చేయాలని డిమాండ్ చేశారు. సిరికొండ శ్రీనివాస్ పై పోలీసులు దౌర్జన్యంతో దాడి చేయడంతో గాయాలపాలు కాగా ప్రైవేటు వైద్యశాలలో చికిత్సలు చేస్తున్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ వారి పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేసింది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పొంచెట్టి రాకేష్, జక్కుల తిరుపతి, వేములవాడ పట్టణ అధ్యక్షులు రాఫెలి శ్రీధర్, వేములవాడ అర్బన్ అధ్యక్షులు బుర్ర శేఖర్, చందుర్తి మండలాధ్యక్షులు మొకిలే విజేందర్, కోనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ, రూరల్ మండలం సర్పంచులు, ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిపాలే బిడ్డకు క్షేమకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందాల శారద, అంగన్ వాడి ఉపాధ్యాయురాలు ద్యావనపల్లి జ్యోతి, తూం అనిత, సంటి సంధ్య, మ్యాకల సుజాత, గ్రామ ఆరోగ్య సంరక్షణ అధికారి రేణుక,ఆశ కార్యకర్తలు, తల్లులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో బొల్లాజి సురక్ష ప్రతిభ

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జావెలిన్ డే సందర్భంగా శనివారం నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలలో సిరిసిల్ల గీతానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల 6వ తరగతి విద్యార్థిని బొల్లాజి సురక్ష అద్భుత ప్రతిభ కనబరిచింది. 60 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానం, స్టాండింగ్ బ్రాడ్ జంప్‌లో ద్వితీయ స్థానం సురక్ష ప్రతిభ చూపించింది. ఈనెల 7 న హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సురక్ష ఎంపికైంది. ఈ సందర్భంగా విజయం సాధించిన బొల్లాజి సురక్షను తరగతి ఉపాధ్యాయురాలు రేణుక, సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతి, పిఈటి సురేష్ అభినందించారు.



జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు,తల్లిదండ్రులకు గర్వకారణమని,రాష్ట్రస్థాయి పోటీలలో కూడా సురక్ష అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలి



వాస్తవం : రాజేంద్రనగర్

ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియను ఆగస్టు 10 వరకు పొడిగించిందని అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూచించారు. శనివారం ఓటర్ జాబితా సవరణ సహాయ శిబిరంలో ఇన్యూమరేషన్ ఫాం నింపి మ్యాపింగ్ చేయడంలో వారు ఓటర్లకు సహకారం అందించారు. అనివార్య కారణాల చేత ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫామ్ లో వివరాలు ఇవ్వనివారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో స్థానిక ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా మా వంతు సహకారం అందిస్తామని మణికొండ నిక్నాపూర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు గుట్ట మీది నరేందర్, అందె లక్ష్మణరావు, షేక్ ఆరిఫ్, భానుచందర్ తెలిపారు.

## పరిశుభ్రతను విధిగా పాటించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి

వాస్తవం : హుస్నాబాద్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిశుభ్రతను విధిగా పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 6 వ వార్డు లో సఫాయి అప్నా భీమారీ బగావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్, కౌన్సిలర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సాబ్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ...పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, పాత టైర్లలో, కుండ లలో, రంజాన్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని డయేరియా, డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ రోగాలు రాకుండా తగు



జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇంటి పరిసరాలలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, స్వచ్ఛతను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండ రజిత , తిరుపతి , సంపత్ , బత్తుల స్వరూప ,కో ఆప్షన్ మెంబర్ పున్న లావణ్య ,శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్, జవాన్ సారయ్య,శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# మై భారత్ జిల్లా సలహా కమిటీ సమావేశం

వాస్తవం : సిరిసిల్ల

జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాల సముదాయంలోని అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లో మై భారత్ నమోదు డ్రైవ్‌కు సంబంధించి జిల్లా సలహా కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ గడ్డం నగేష్ మాట్లాడుతూ.... జిల్లాలోని యువతకు మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా వివిధ జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. జిల్లాలో నమోదు లక్ష్యాలను సాధించేందుకు మండల, గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మై భారత్ జిల్లా కార్యక్రమ ఉమ్మడి జిల్లా అధికారి గోలి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... ప్రస్తుతం సిరిసిల్ల జిల్లాలో కొనసాగుతున్న మైభారత్ ఇంటెన్సివ్ నమోదు, అవగాహన డ్రైవ్ జులై 1 నుండి ఆగస్టు 15 వరకు కొనసాగుతుందని, పాఠశాలలు, కళాశాలలు,క్రీడాకారులు యువజన సంఘాల, భాగస్వామ్యంతో ఈ డ్రైవ్‌ను మరింత ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాసాచారి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్,మైభారత్ జిల్లా కార్యక్రమ అధికారి జి.కిరణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.



# కంపోస్ట్ షెడ్ ఫినిషింగ్ పరిశీలన



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని కంపోస్ట్ షెడ్ ఫినిషింగ్ పనులను శనివారం గ్రామపంచాయతీ సర్పంచ్ షేక్ యాస్మిన్ పరిశీలించారు.గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిటికీల మరమ్మతు పనులు, ప్రైమరీ స్కూల్ వాష్‌రూమ్ రిపేర్ పనులు, హై స్కూల్ వాష్–రూమ్ రిపేర్ పనులను పరిశీలించారు.గ్రామంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ అంజయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (ఆగస్ట్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని,నిబంధనలకు విరుద్ధంగా డిజె వినియోగించరాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.






# అత్యంత వైభవంగా గీతం 17వ స్నాతకోత్సవం

## 1990 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న దర్శకుడు రాజమౌళి

వాస్తవం : పటాన్ చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన 17వ స్నాతకోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 1990 మంది విద్యార్థులకు 1532 మంది అండర్ గ్రాడ్యుయేట్, 372 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్, 86 మంది పీహెచ్.డీ. స్కాలర్లు పట్టాలు ప్రదానం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత భారతీయ చలన చిత్ర దర్శకుడు శ్రీ ఎస్.ఎస్. రాజమౌళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గీతం అధ్యక్షుడు–విశాఖపట్నం లోక్ సభ సభ్యుడు భరత్ అధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారంతా మహాత్మా గాంధీ విగ్రహానికి, గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా, చేనేత రంగంలో విశేష కృషి, భారతదేశపు గొప్ప వస్త్ర వారసత్వాన్ని పరిరక్షించడంలో అందించిన సేవలకు గుర్తింపుగా, భారతీయ చేనేత కళాకారుడు శ్రీ గజం గోవర్ధనకు గీతం గౌరవ డాక్టరేట్ డీ.లిట్ ప్రదానం చేసింది. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం 17 బంగారు పతకాలను అందజేశారు. బీ.టెక్.లోని అన్ని విభాగాలలో టాపర్ గా నిలవడంతో పాటు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంకు సాధించిన డిగుడాడి ప్రణవ్ రాహుల్ ప్రెసిడెంట్ పేరిట నెలకొల్పిన రెండు బంగారు పతకాలను అందుకున్నారు. అలాగే, పరిశోధన, ఆవిష్కరణల రంగంలో గణనీయమైన కృషి చేసిన 86 మంది పరిశోధక విద్యార్థుల పీహెచ్.డీ. స్కాలర్లు కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేసింది. అత్యుత్తమ పరిశోధన విజయాలకు గాను, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (అర్థశాస్త్ర విభాగం) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ అర్షద్ అన్సారీ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎన్. సురేంద్రబాబులకు 'ఉత్తమ పరిశోధకుడు' (బెస్ట్ రీసెర్చర్) అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రాజమౌళి స్నాతకులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి తత్వాన్ని గుర్తు చేస్తూ పట్టభద్రులను ఉత్తేజపరిచారు. అచంచలమైన అంకితభావం, అభిరుచి, కఠోర శ్రమ ద్వారా తాము ఎంచు కున్న రంగాలలో శ్రేష్ఠతను సాధించాలని సూచించారు. ప్రతి ప్రయత్నాన్ని నిబద్ధతతో, లక్ష్యంతో కొనసాగించాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు. తన అధ్యక్షోపన్యాసంలో,భరత్ పట్టభద్రులైన విద్యార్థులు అభినందిస్తూ, విజయానికి ఏడు మార్గదర్శక సూత్రాలను వివరిస్తూ రాజమౌళి సందేశాన్ని పునరుద్ఘాటించారు. పెద్ద కలలు కనండి, మిమ్మల్ని మీరు నమ్మండి, గొప్ప వ్యక్తులతో కలిసి ఉండండి. మీ లక్ష్యాల పట్ల అభిరుచితో నిబద్ధతతో ఉండండి. నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ ఉండండి. వినయంగా ఉండండి, ఇచ్చిన మాటను ఎల్లప్పుడూ నిలబెట్టుకోండి అని సలహా ఇచ్చారు. వార్షిక నివేదికను సమర్పిస్తూ, హైదరాబాదులో అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, గీతం సాధించిన విజయాలను వివరించారు. విద్య, పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠత ద్వారా సామాజిక బాధ్యత గల నాయకులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. పట్టభద్రులైన విద్యార్థులు నైతిక ప్రవర్తన, వృత్తిపరమైన నైపుణ్యం, దేశ నిర్మాణానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ స్నాతకోత్సవ ప్రతిజ్ఞ చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ వందన సమర్పణ చేశారు. 17వ స్నాతకోత్సవ కార్యక్రమం, విద్యాపరమైన నైపుణ్యం, పరిశోధన, నూతన ఆవిష్కరణలు, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల గీతం హైదరాబాదు అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబించింది.




## పేకాటరాయుళ్ల పట్టివేత



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలోని కటకం చంద్రయ్య కు చెందిన వ్యవసాయ షెడ్డు లో శనివారం పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి రూ. 3,155 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు.

## సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన బిట్ల సుశీల్ కుమార్



**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఓటరు జాబితా నమోదు ప్రత్యేక సవరణ ప్రక్రియ ( సర్) కార్యక్రమం జూబ్లీహిల్స్ నియోజకవర్గం జవహర్ నగర్ లో పరిశీలించారు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ,డివిజన్ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి ముఖ్యుడు బిట్ల సుశీల్ కుమార్. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ గౌస్ భాయ్, బి ఎల్ ఏ విజయ్ గౌడ్,అశోక్‌తో పాటు నజర్ పాల్గొన్నారు.

# కార్పొరేట్ చేతుల్లో మీడియా

**హైదరాబాద్, ఆగస్ట్ 1:** రానున్న రోజుల్లో యువత ఆలోచనలే మార్పునకు బాట కాబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం 'రాజ్యాంగం -- ప్రజాస్వామ్యం -- పత్రికా స్వేచ్ఛ' అనే అంశంపై ఓ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ దేశంలో మీడియా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పరిస్థితులు, సోషల్ మీడియా ప్రాధాన్యతపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త తరానికి సమాజంపై ఎకువ కమిట్‌మెంట్ ఉన్నదని, ఢిల్లీలో యువత ఆందోళనలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పుడున్న పిల్లలకు దేశంపై ప్రేమ, పట్టింపు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ అంశంలో జెన్ జీ చేపట్టిన ఆందోళనలను మీడియా పట్టించుకోకున్నా నాన్‌బయాలజిక్ అన్న వారి మెడలను యువత వంచారని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలుగా తాము చేయలేని పనిని దేశ యువతరం చేసి చూపించిందని కొనియాడారు. ప్రభుత్వాలు మీడియా మేనేజ్‌మెంట్ చేస్తే సరిపోతుందని అనుకుంటాయని, కానీ మొన్న ప్రధాని అర్ధరాత్రి ఇన్‌స్టాలో వీడియో పెట్టాల్సిన పరిస్థితిని తెచ్చారని పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఆందోళన వల్ల కేవలం ప్రభుత్వం మాత్రమే వణకలేదని పాలకపక్షంతో అంటకాగిన మీడియాకూ చెమటలు పట్టాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా దెబ్బకు భజన మీడియా బల్బులు ఎగిరిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో మీడియా స్వేచ్ఛ పూర్తిగా హరిస్తున్నారని, మీడియా సంస్థలు తమ ఉనికిని కాపాడుకోవడానికి తీవ్రంగా ఊగిసలాడాల్సిన పరిస్థితులు వచ్చాయని కేటీఆర్ తెలిపారు.

### సోషల్ మీడియానే కీలకం

డిజిటల్ యుగంలో వార్తల వేగం కంటే విశ్వసనీయతే ముఖ్యమని, సోషల్ మీడియా లేకపోతే ప్రభుత్వాల్లో ఎలాంటి చలనం వచ్చేది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని (ఫేక్ న్యూస్) ఎప్పటికప్పుడు ఫ్యాక్ట్ చెక్ చేసి ప్రజలకు నిజాలు చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ఒక రీట్వీట్ చేసినందుకు నల్ల బాలు అనే వ్యక్తిని 15 రోజులు జైల్లో పెట్టారని కేటీఆర్ గుర్తుచేశారు. లగచర్ల దాడిలో రైతులపై కేసులు పెడితే ఏ మీడియా రాయలేదని ఆయన మండిపడ్డారు.

సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో అంతే నష్టం కూడా ఉంటుందని తెలిపారు. ఫేక్ న్యూస్ కొందరి తలరాతలు మారుస్తుందని, ఈ విషయంలో అందరం బాధితులమేనని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో కొందరు పనిగట్టుకొని తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రగతి భవన్‌లో 152 బెడ్‌రూమ్‌లు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేశారని, ఇప్పుడు అందులో ఉంటున్న మంత్రులే ఎన్ని రూమ్‌లు ఉన్నాయో తెలుపాలని కోరారు. అలాగే రూ.84 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని చిత్రీకరించారని, సినిమా ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేశారంటూ ఆరోపణలు గుప్పించారని ఆవేదన వ్యక్తంచేశారు.

### కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా

ప్రధాన మీడియా అంతా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయి వ్యాపార ధోరణిలో నడుస్తున్నదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మీడియా పనిచేయాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ శ్రీరాముడు, అయోధ్య రామాలయం అంశాలను రాజకీయాల కోసం వాడుకుంటున్నదని మండిపడ్డారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అంతిమ విజేతలని పేర్కొన్నారు. ఎవరైనా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, కమ్యూనిస్టు భావ జాలాన్ని అణచివేయడం సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వాలు పత్రికలపై ఎన్ని ఆంక్షలు విధించినా, వామపక్ష పత్రికలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికి నిరంతరం పోరాడుతున్నాయని తెలిపారు. పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని, కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థలు వాస్తవాలను వక్రీకరిస్తూ వార్తలు ప్రసారం చేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. ఎన్నికలు నిర్వహించడం మాత్రమే ప్రజాస్వామ్యం కాదని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పాలన సాగినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం ఉం టుందని చెప్పారు. అధికారంలోకి రావడానికి పాలక పార్టీలు అన్ని మార్గాలను ఉపయోగిస్తున్నాయని, ప్రజల భాగస్వామ్యం లేని పరిపాలనను ప్రజాస్వామ్యంగా చెప్పలేమమని అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు.

అసమానతలు తొలగి సమానత్వం సిద్ధించేలా పత్రికలు ప్రజల గొంతుకగా నిలువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎడిటర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు. మొదట భాష మార్చుకోవాల్సింది సీఎం రేవంత్‌రెడ్డినేనని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఒక పక రాజకీయ నేతల హేట్ స్పీచ్‌పై శాసనసభలో చర్చ జరుగుతున్న వేళ ఇదే అంశంపై కేటీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మధ్య సంభాషణ ఆసక్తికరంగా సాగింది. మొదట మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ ఉద్యమనాయకుడిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటే తమకు అపార గౌరవమని, ఐతే అసెంబ్లీ సమావేశాలకు హాజరై సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్‌లో ఎవరు తప్పు చేసినా తమ అభిప్రాయాలను నిర్మోహమాటంగా చెబుతామని, అదే కాంగ్రెస్ పార్టీలో ఉన్న గొప్పతనమని చమతరించారు. దీనికి కేటీఆర్ స్పందిస్తూ తాము ముందు మర్యాదగానే ఉన్నామని, ముఖ్యమంత్రే పదేపదే తమపై అసభ్యకర వాఖ్యలు చేశారని పేర్కొన్నారు. తాను, సీఎం, పీసీసీ అధ్యక్షుడు తమిళనాడులో సమావేశానికి వెళ్లినప్పుడు ముఖ్యమంత్రి చేసిన తీర్మానాలకు మద్దతు పలికామని గుర్తుచేశారు.

# కన్నీళ్లు పెట్టించే మానవీయ కథనాలు

................................

**చూడు..చూడు పేదల బతుకులు..అవి కూలుతున్న గోడలు రాయి..రాయి అవే రాయి..**

......................................

ప్రజాసమస్యల పరిష్కారంపై అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగేలా చేసేందుకు విలేకరులు తమ సామాజిక బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చేందుకు వార్తా కథనాలు అవసరం. విలేకరులకు ప్రత్యేక గుర్తింపును కూడా కథనాలే సాధించిపెడతాయి. వార్త కథనం


**ఎలా సేకరించాలి?**

**ఎలా ప్రారంభించాలి?**

**ఎలా ముగించాలి?**

అన్న ప్రశ్నలకు కసరత్తు తప్పకుండా చేయాల్సి ఉంటుంది. విలేకరులు తమ సామాజిక బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చేందుకు వార్తలతో పాటు, వార్తా కథనాలు ఎంతగానో దోహదపడతాయి.వివిధ ప్రజాసమస్యలపై విలేకరులు అందించే కథనాలు ప్రభుత్వాన్ని కదిలిస్తాయి. అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగేలా చేస్తాయి. సత్ఫలితాలను ఇచ్చే వార్తా కథనాలతో ప్రజల మనస్సును విలేకరులు గెలుచుకుంటారు. సమాజంలో వారికి వ్యక్తిగతంగా మంచి గుర్తింపును, ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెడతాయి. కథనాలను ప్రచురించిన పత్రికలకు పాఠకుల్లో మంచి ఆదరణ దక్కుతుంది.అయితే నాణ్యమైన కథనాల సేకరణకు విలేకరులు తీవ్రమైన కసరత్తు చేయాల్సి ఉంటుంది. ముందుగా సమస్యను గుర్తించాలి. గుర్తించిన సమస్య పూర్వాపరాలను అధ్యయనం చేయాలి.క్షేత్రస్థాయిలోకి వెళ్ళి విలేకరి సమస్య మూలాలను వెతకాలి. బాధితులు, సంబంధిత అధికారులతో మాట్లాడాలి. అవసరమైన ఫొటోలు సేకరించాలి. ఇలా సేకరించిన వివరాలను కథనం రూపంలో తీర్చిదిద్ది ఆకర్షణీయమైన శీర్షికను రాయాలి. పదునైన లీడ్ రాయాలి. మధ్యలో బాధితుల అభిప్రాయాలను జోడించాలి. చివరగా సంబంధిత అధికారి వివరణ జతచేయాలి. ఇలా అనేక అంశాలు కథనంలో ఉంటాయి. వార్తా కథనాలకు కేస్ స్టడీలే ప్రాణం. ప్రత్యక్ష ఉదాహరణలతో రాసిన వార్తల్లో జీవం ఉట్టిపడుతూ ఉంటుంది. క్షేత్రస్థాయిలోకి వెళ్లి రాయడం వల్ల సమస్య తీవ్రతతో పాటు ఆ తీవ్రతను కళ్లకుగట్టే చక్కని ఫొటోలు, బాధితుల అభిప్రాయాలు కూడా దొరుకుతాయి. ఇలాంటి కథనాలకు పత్రికా ప్రచురణలో ఎనలేని ప్రాధాన్యత దక్కుతుంది. అయితే కథనాల్లో చాలా రకాలుంటాయి. పరిశోధనాత్మక కథనాలు, మానవీయ కథనాలు, శాస్త్రవిజ్ఞాన కథనాలు, క్రీడా, సినిమా సంబంధ కథనాలు ఇలా అనేక రకాల కథనాలు వార్త పత్రికల్లో దర్శనమిస్తుంటాయి. అన్నింటికన్నా ముఖ్యంగా పరిశోధనాత్మక కథనాలకు అత్యంత ప్రాధాన్యత ఉన్నది. అదేవిధంగా మానవీయ కథనాలు పాఠకుల గుండెని తాకి వారి మనస్సులను దోచుకుంటాయి. మానవీయ కథనాలు బాధితులకు బాసటగా నిలుస్తాయి. కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడిచే అవకాశం మీతోపాటు మీరు పనిచేసే పత్రికకూ దక్కుతుంది.

'చూడు..చూడు..పేదల బతుకులు..చూడు..చూడు పేదల వాడలు..అవి కూలుతున్న గోడలు..బతకలేని బతుకులు..తెగిన గాలిపటాలు ..రాయి..రాయి అవే రాయి..' ఇలా మానవీయ




కథనాలతో యావత్ పాఠకలోకాన్ని కదిలించొచ్చు..కన్నీళ్లు పెట్టించొచ్చు. బాధితులకు భరోసా కల్పించొచ్చు. అందుకే మానవీయ కథనాలు విలేకరులకు ఎనలేని ఖ్యాతిని తెచ్చిపెడతాయి. ఇక విద్య, వైజ్ఞానిక కథనాలు పాఠకుల్లో వివేకాన్ని , విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి. నూతన ఆవిష్కరణలు, సైన్స్ అండ్ టెక్నాలజీ,ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల మీద అందించే విశ్లేషణాత్మక కథనాలతో



ఆయా విలేకరులు , పత్రికల ప్రతిష్ట పెరిగేలా చేస్తుంది. భారతదేశానికి వ్యవసాయమే జీవనాధారం. మూడొంతుల మంది ప్రజలు గ్రామీణ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే వ్యవసాయం, గ్రామీణ జీవన బతుకు చిత్రం మీద విరివిగా కథనాలు రాయాలి. ఈ వ్యవస్థ మీద కథనాలు రాసే సందర్భంలో అధ్యయనం తప్పనిసరి. అలాగే భారత రాజకీయ వ్యవస్థ మీద పార్టీల స్థితిగతులు, కార్యక్రమాలు, ప్రభుత్వాల పనితీరు ఇలా అనేక అంశాల మీద కథనాలు విరివిగా వస్తుంటాయి. ఈ కథనాలు రాసే సందర్భంలో విలేకరులు విశ్వసనీయ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని మాత్రమే కథనాలు రాయాలే తప్ప ఊహలు, ఊహాగానాలు, గాసిప్స్ వంటి అంశాలను ఆధారంగా చేసుకుని కథనాలను వండివార్చరాదు. ఇలా పత్రికా ప్రపంచంలో కథనాలకు ఎనలేని ప్రాముఖ్యత ఉన్నది. రానున్న వ్యాసాల్లో ఒక్కో కథనం మీద మరింత విపులంగా చర్చిద్దాం.

.......................................

**మానసాని కృష్ణారెడ్డి**
**8074124190**
**9618616110**

.......................

కే.ఆర్ 'శైలి'
పాత్రికేయ పాఠశాల
9618616110
8074124190

# వార్తల నిర్మాణం పూసల దండ తీరుగా ఉండాలి

ఎడిటింగ్ అంటే కుదింపు, కూర్పు అని అర్థం. ఉదాహరణకు ఓ సినిమాను సంవత్సరాలపాటు చిత్రీకరిస్తారు. 10 నుంచి 15 గంటల నిడివికల దృశ్యాల చిత్రీకరణను కుదించి, భావం దెబ్బతినకుండా వీక్షకులకు 3గంటల నిడివికల చిత్రాన్ని అందిస్తారు.ఈ బాధ్యతను నెరవేర్చేది ఎడిటర్. అదేవిధంగా గంటల తరబడి విపులంగా దృశ్యాలను చిత్రీకరించిన అంశాన్ని సమయానుకూలంగా, 20 నిమిషాల్లో, 30 నిమిషాల పాటో ప్రసారం చేయడానికి వీడియో ఎడిటర్లు అంశాన్ని కుదిస్తారు. అలాగే మండల విలేకర్లు, జిల్లా విలేకర్లు రోజువారి సంఘటనలను వార్తలను విపులంగా రాసి ప్రచురణార్థం పంపిస్తారు. విలేకర్లు పంపించిన విషయాలను యథాతథంగా ప్రచురిస్తే ప్రతికల్లో ప్రదేశం (స్పేస్) సరిపోదు. పత్రికల్లో ప్రదేశం (స్పేస్) విలువైనది. తక్కువ ప్రదేశంలో ఎక్కువ అంశాలను పాఠకులకు అందించాలి. అందుకే విలేకర్లు పంపించిన వార్తలను కుదించి తక్కువ ప్రదేశంలో వార్తలను కూర్పు చేయాలి. ఈ పనిని చేసేవారిని సంపాదకులు, ఉప సంపాదకులు అంటారు. వార్తను లేదా కథనాన్ని ఎడిటింగ్ చేసే సందర్భంలో జాగ్రత్తలు తప్పనిసరి. మూల విషయ భావం ఎట్టిపరిస్థితుల్లో దెబ్బతిన రాదు.ఎడిట్ చేసే సందర్భంలో విలేకర్లు అక్కడ జరిగిన సంఘటనను వివిధ కోణాల్లో అర్థం చేసుకుని వార్తలను పంపిస్తుంటారు. వార్తల సేకరణ సమయంలో వారి దృష్టిలో అనేక అంశాలు కన్పిస్తాయి. ఇలా కన్పించిన అంశాల్లో ఒక్కసారి రాష్ట్రం మొత్తం పాఠకుల దృష్టిని ఆకర్షించే అంశాలు కూడా ఉంటాయి. ఆ విషయాలను ఒక్కోసారి వార్తలను పంపించిన విలేకర్లకు కూడా తెలియవు. కానీ అలా పంపించిన వార్తల్లోని వినూత్న కోణాన్ని సబ్ఎడిటర్ గుర్తించి ఆ కోణాన్ని ఆవిష్కరించాలి. ఉదాహరణకు జ్వరంతో ఓ గ్రామంలో ఇద్దరు వ్యక్తులు చనిపోయారని విలేకరి వార్తను పంపించారనుకుందాం. ఆ వార్తలో లోన ఎక్కడో స్వైన్ ఫ్లూతో ఆ ఇద్దరు వ్యక్తులు మృతిచెందారని డాక్టర్లు చెప్పారని ఆ విలేకరి వార్తలో ఓ చివరన పదాన్ని జోడించారని అనుకుందాం. అలాంటి సందర్భంలో సబ్ఎడిటర్ చేయాల్సిన పని ఏంటంటే? స్వైన్ఫ్లూతో మృతి చెందడం అనే విషయం ప్రాధాన్యత కల అంశం.ఈ అంశాన్ని హైలెట్ చేయాల్సి ఉంటుంది. వార్త రాసిన విలేకరికి స్వైన్ఫ్లూ ప్రాధాన్యత తెలియకపోవచ్చు. కానీ అక్కడ డాక్టర్ నిర్ధారించిన అంశాన్ని యథాతథంగా రిపోర్ట్ చేసి పంపించాడు. అంశాన్ని సబ్ఎడిటర్లే గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలి. ఒక విలేకరి తను పంపే వార్తను ఒకటికి పది సార్లు పరిశీలించుకుని తనే పాఠకుడినైతే ఎలా ఉంటుందో అనే కోణంలో వార్తలను అక్షర దోషాలు లేకుండా వాక్య నిర్మాణం సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. ఎంత నాణ్యమైన సబ్ఎడిటర్ అయినా తన వార్తను ఎడిటింగ్ చేయలేనంతగా సంపూర్ణంగా వార్తను అందించినప్పుడే పాత్రికేయులు రాణించగలు గుతారు. వార్త అయినా కథనాలైనా విలేకర్లు రాసే వార్త ఒక పూసల గొలుసు మాదిరిగా ఉండాలి. గొలుసులో ఒక్క పూస తెగిపడిపోయిందంటే ఆ గొలుసే పూర్తిగా పనికిరాకుండా పోతుంది. అలాగా వార్త కూడా ఉండాలి. అదేవిధంగా ఎంత మంచి విలేకరి రాసిన వార్తనైనా ఎడిటింగ్ చేసి తీరుతాననే ఆరోగ్యకరమైన పట్టుదల సబ్ ఎడిటర్లలో ఉండాలి.

.....................................

# కనికరం లేని మెడికల్ బోర్డు

**వెంకటేశ్వర్లు కార్మికుడికి వైద్య పరీక్షలు నిర్వహించి అన్ఫిట్‌గా ప్రకటించాలి**
**జీఎల్‌బికేఎస్ (ఐఎఫ్‌టీయు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ**

**వాస్తవం : గోదావరిఖని**



శనివారం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) ఆర్ జీ 1 డివిజన్ ముఖ్యుల సమావేశం గోదావరిఖని ఐఎఫ్‌టీయు కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశంలో జీఎల్‌బికేఎస్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ మాట్లాడు తూ సింగరేణిలోని మందమర్రి ఏరియా కాశిపేట వన్ ఇంక్లైన్లో పని చేస్తున్న జనరల్ అసిస్టెంట్ ఇ.వెంకటేశ్వర్లు సంవత్సరం క్రితం ఒక రోడ్డు ప్రమాదంలో ఒక కాలును పూర్తిగా కోల్పోయాడు, మరొక కాలు చచ్చుబడిపోయిందని నడవలేని ఈ స్థితిలో ఉన్న తను తేదీ:18-07-2026న కొత్తగూడెంలో జరిగిన కార్పొరేట్ మెడికల్ బోర్డుకు హాజరయ్యారు. ఇతనిని అన్ఫిట్ ఫర్ అండర్ గ్రౌండ్ ఫిట్ టు వర్క్ జనరల్ అసిస్టెంట్ ఆన్ సర్ఫేస్ అని ప్రకటించారు. అయితే కారుణ్య నియామకాల్లో కారుణ్యం చూపించకుండా మెడికల్ బోర్డు దళారుల పైరవీకారుల దందాగా కొనసాగుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్న కార్మికులు లక్షల్లో డబ్బులు దళారుల చేతుల్లో పెట్టలేక మెడికల్ బోర్డుపై నమ్మకంతో హాజరు అయితే నిరాశ ఎదురవుతుంది వెంకటేశ్వర్లు లాంటి వాళ్లు అన్ఫిట్ కాని వాళ్ళు అనేకమంది ఉన్నారన్నారు.డాక్టర్ల బృందం రోగుల శారీరిక మానసిక స్థితిపై నిజాయితీగా స్పందించటం లేదన్నారు. మెడికల్ బోర్డు అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణలు చేపట్టినా ఫలితం శూన్యం అన్నారు. మెడికల్ బోర్డు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని ఆరోపించారు.మెడికల్ బోర్డు నీతిగా నిజాయితీగా మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికుడు వెంకటేశ్వర్లుకు తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించి అన్ఫిట్ చేయాల్సిందిగా సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జీ ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, నాయకులు ఐ.రాజేశం, ఎస్ ప్రసాద్, పోగుల శేఖర్ , కంపెల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్‌లో వీధి కుక్కల బీభత్సం



**బీర్పూర్ : వాస్తవం:**

బీర్పూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు గ్రామస్తులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే ప్రజలు వీధి కుక్కల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కొన్ని పెంపుడు జంతువులపై కూడా కుక్కలు దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.వీధి కుక్కల సమస్యను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని వాటిని పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకముందే గ్రామ పంచాయతీ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**-కాటారంలో సాధన సమితి మండల కమిటీ ఎన్నిక**

**వాస్తవం : కాటారం**



చాకలి (రజక) కులస్తులను వెంటనే బీసీ జాబితా నుంచి తొలగించి ఎస్సీల జాబితాలో చేర్చాలని రజక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో రజక ఉద్యమ సాధన సమితి నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు గోపరాజు సాంబలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.గౌరవ అధ్యక్షుడిగా పున్నం రాజయ్య, ఎస్సీ సాధన సమితి మండల అధ్యక్షుడిగా పెనుగొండ రాజయ్య, ఉపాధ్యక్షుడిగా నడికోట లింగయ్య, యూత్ మండల అధ్యక్షుడిగా పైడాకుల మహేందర్, అలాగే రజక సంఘం అధ్యక్షుడిగా మూసాపూరి నరసయ్యలను ఎన్నుకున్నారు. సభ్యులుగా గుడికాంతల శంకర్, శ్రీరాముల వెంకటస్వామి, ఎదునూరి రాజు, కర్లగుంట సురేష్, పున్నం మహేష్, పెనుగొండ సమ్మయ్య, పెను గొండ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాంకేతికంగా బీసీ జాబితాలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రజకులు సామాజిక వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్పందించి ఎస్సీ హోదా కల్పించే వరకు గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రజక సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో స్పెక్ట్రా స్కూల్ సమీపంలో రూ.60 లక్షల వ్యయం తో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడు తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు నియోజకవర్గం లోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన రహదారులు డ్రైనేజీలు తాగునీటి వంటి అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, 4వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాదరావుపేటలో జోరుగా పారిశుధ్య పనులు..గడ్డి మందు పిచికారీ

**- పరిశుభ్రతే ధ్యేయం..**
**వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు**

**వాస్తవం : కాటారం**



కాటారం మండలం జాదరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం విస్తృతంగా పారిశుధ్య పనులు నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కల నివారణకు పంచాయతీ సిబ్బందితో గడ్డి మందు పిచికారీ చేయించారు. అలాగే వీధుల్లో మురుగు నీరు నిలవకుండా నిలిచిపోయిన చెత్తాచెదారాన్ని పారిశుధ్య కార్మికులతో తొలగించి కాలువలను పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా ఈ పారిశుధ్య డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీ సిబ్బంది శ్రమతో పాటు ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి సువర్ణ, ఉప సర్పంచ్ కోట అశోక్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యుడు దుర్గం అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.


**జర్నలిస్ట్ సంక్షేమ సంఘం**
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# మీసేవలో చరిత్రాత్మక రికార్డు

## ఒక్కరోజులో 2.20 లక్షల లావాదేవీలు

- రాష్ట్ర ఈ-గవర్నెన్స్ వ్యవస్థ బలోపేతానికి నిదర్శనం
- ఫ్యామిలీ కార్డు దరఖాస్తులకు అత్యధిక స్పందన
- సులభంగా, వేగంగా, పారదర్శకంగా సేవలు అందించడం వల్లే ఈ స్థాయి ఆదరణ

— మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు —



**తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ పాలనకు ప్రతీకగా నిలిచిన మీసేవ సేవలు మరో అరుదైన ఘనతను సాధించాయి. గతంలో రోజుకు సగటున 70 నుంచి 80 వేల వరకు మాత్రమే నమోదయ్యే లావాదేవీలు, తాజాగా ఒక్కరోజులోనే 2.20 లక్షలకు చేరుకోవడం విశేషమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మీసేవ చరిత్రలో తొలిసారిగా రెండు లక్షల మార్క్‌ను అధిగమించడం రాష్ట్ర ఈ-గవర్నెన్స్ వ్యవస్థ బలోపేతానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ కార్డు దరఖాస్తులకు అత్యధిక స్పందన లభించగా, రవాణా శాఖ సేవలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర పౌర సేవల కోసం కూడా భారీ సంఖ్యలో ప్రజలు మీసేవను ఆశ్రయించినట్లు వెల్లడించారు.**

**హైదరాబాద్, ఆగస్టు 1:** తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ పాలనకు ప్రతీకగా నిలిచిన మీసేవ సేవలు మరో అరుదైన ఘనతను సాధించాయి. గతంలో రోజుకు సగటున 70 నుంచి 80 వేల వరకు మాత్రమే నమోదయ్యే లావాదేవీలు, తాజా గా ఒక్కరోజులోనే 2.20 లక్షలకు చేరుకో వడం విశేషమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మీసేవ చరిత్రలో తొలి సారిగా రెండు లక్షల మార్క్‌ను అధిగమించడం రాష్ట్ర ఈ-గవర్నెన్స్ వ్యవస్థ బలోపేతానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ కార్డు దరఖాస్తులకు అత్యధిక స్పందన లభించగా, రవాణా శాఖ సేవలు, ఆదాయ ధ్రువీకరణ పత్రా లు, ఇతర పౌర సేవల కోసం కూడా భారీ సంఖ్యలో ప్రజలు మీసేవను ఆశ్ర యించినట్లు వెల్లడించారు. ప్రజలకు సులభంగా, వేగంగా, పారదర్శకంగా సేవలు అందించడం వల్లే ఈ స్థాయి ఆద రణ లభించిందని మంత్రి అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి సాంకేతిక అంతరాయాలు లేకుండా లక్షలాది లావాదేవీలను విజయవంతంగా నిర్వహించిన మీసేవ బృందాలు, సాంకేతిక నిపుణులు, సంబంధిత శాఖల అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా భవిష్యత్తులో మరిన్ని పౌర సేవలను మీ సేవ వేదిక ద్వారా అందుబాటులోకి తీసు కురానున్నట్లు వెల్లడించారు. సాంకేతికతను మరింత సమర్థంగా వినియోగించి సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. ప్రతి పౌరుడు ప్రభుత్వ సేవలను కార్యాలయాల చుట్టూ తిరగకుండా డిజిటల్ విధానంలో సులభంగా పొందేలా మీసేవను మరింత విస్తరించే దిశగా చర్య లు కొనసాగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. దీంతో తెలంగాణ డిజిటల్ గవర్నెన్స్‌లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోం దని ఆయన పేర్కొన్నారు.

### బాధ్యతలు స్వీకరించిన పర్సనల్ ఆఫీసర్ తిరుపతిని

# సన్మానించిన ఏఐటియుసి నాయకులు



**వాస్తవం, గోదావరిఖని, ఆగస్టు 1**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియాకు నూతనంగా పర్సనల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన రెడ్డిమల్ల తిరుపతిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో శనివారం అర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ తిరుపతికి ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు పూల బోకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీనులు మాట్లాడుతూ ఆర్జీ వన్ ఏరియాలో ఉన్న కార్మికుల సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కారానికి కృషి చేయాలని, కార్మికుల మన్ననలు పొందాలని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, గండి ప్రసాద్, చెప్యాల భాస్కర్, సయ్యద్ సోహెల్, సిర్ర మల్లికార్జున్, పి.విజయలక్ష్మి, నాయకులు పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, బలుసు రవి,బండి మల్లేష్, ఇజ్జగిరి రాజు,గొడిశల నరేష్, ఉప్పులేటి తిరుపతి, బి.సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



### జైపూర్ రైతు వేదిక వద్ద

# మొక్కలు నాటిన ఏడిఏ

**వాస్తవం, జైపూర్, ఆగస్టు 01**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లో హరిత హారంలో భాగంగా శనివారం జైపూర్ రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. ఇందులో చెన్నూరు ఏ డి ఏ ప్రసాద్. ఏ ఓ సైదా, ఏఈవో సంధ్య, సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబల్ల రవి పాల్గొన్నారు.

# జైపూర్ ఇంచార్జ్ ఏంపి డిఓగా శ్రీపతి బాపూరావు



**వాస్తవం, జైపూర్, ఆగస్టు 01**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు జైపూర్ ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి. సత్యనారాయణ నుండి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జైపూర్ మండల పంచాయతీ కార్యదర్శులు మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, వారికి పూలమొక్క అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏ. సత్యనారాయణ, టి. శ్రీనివాస్, పి. సురేష్, బి. శ్రావణ్ కుమార్, ఎస్. రాకేష్, బి. వెంకటేష్, ఏం. భాస్కర్, బి. ఉదయ్ కుమార్, బి. సురేందర్, ఏ. రమాదేవి, డి. తిరు మల, ఎస్. సుప్రియ మరియు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఇంద్రావతి( సీనియర్ అసిస్టెంట్), ఐ. తిరుపతి( జూనియర్ అసిస్టెంట్), మధుసూదన్ (టైపిస్ట్), కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాలకు 19 నుంచి దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

బ్యూరో ఏఎస్సై పోస్టులకు కూడా ఇదే ఫీజు వర్తిస్తుంది. కానిస్టేబుల్ స్థాయి పోస్టులు.. కానిస్టే బుల్ సివిల్, ఏఆర్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఎస్పీఎఫ్, ఫైర్ ఫైటర్, జైలు వార్డర్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీలకు రూ.600గా ఫీజు నిర్ణయించారు. రిజర్వే షన్ వర్తించని బీసీ, ఓసీ అభ్యర్థులకు రూ.1,200 ఫీజు నిర్ణయించారు. అభ్యర్థి ఒకటి కంటే ఎకువ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, దేహదారుఢ్య పరీక్షలు (పీఎంటీ/పీఈటీ) ఒకేసారి నిర్వహిస్తారని చెప్పారు. దీనికి సంబంధించిన వెసులుబాటుగా ఓసీ, బీసీ అభ్యర్థులకు ప్రతి అదనపు క్యాటగిరీ దరఖాస్తుపై రూ.100 ఫీజు తగ్గిస్తామని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.50 తగ్గించనున్నట్టు బోర్డు తెలిపింది.

## న్యాయమూర్తుల నియామకంలో

# పారదర్శకత లోపిస్తోంది

### కొలీజియం నిర్ణయాలపై సుప్రీంకోర్టు జడ్జి కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఆగస్టు1 :** న్యాయమూర్తులను నియమించే 'కొలీజియం' వ్యవస్థ నిర్ణయాల్లో పారదర్శకత లోపిస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఆందోళన వ్యక్తం చేశారు. కొలీజియం తీసుకునే నిర్ణయాల వెనుక గల కారణాలను బహిరంగపరచకపోవడం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు. అర్హత లేని వ్యక్తులు న్యాయవ్యవస్థలోకి ప్రవేశించడానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. శనివారం ఢిల్లీలో విధి థింక్-ట్యాంక్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో జస్టిస్ ఉజ్జల్ భుయాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్లేటో నుంచి బెంతమ్ వరకు అందరూ చెప్పినట్లు.. కోర్టులలో ఏం జరుగుతోంది? తమ న్యాయమూర్తులు ఎవరు? వారు ఎలాంటి తీర్పులు ఇస్తున్నారు? అని తెలుసుకునే పూర్తి హక్కు దేశ పౌరులకు ఉంది. ఈ సమాచారమంతా ప్రజలకు అందుబాటులో ఉండాలి. 2023లో సౌరభ్ కిర్పాల్‌ను ఢిల్లీ హైకోర్టు జడ్జిగా సిఫార్సు చేసినప్పుడు కొలీజియం చాలా స్పష్టమైన కారణాలను వెల్లడించింది' 'అయితే, సౌరభ్ కిర్పాల్‌ను కొలీజియం సిఫార్సు చేసి మూడేళ్లు గడిచినా ఆయన నియామకం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. కారణాలను వెల్లడించకపోవడం వల్ల సమర్థులైన, నిజాయితీ గల న్యాయమూర్తులకు అన్యాయం జరుగుతుంది. ఎలాంటి అర్హత లేని వ్యక్తులు వ్యవస్థలోకి రావడం వల్ల, వారు భవిష్యత్తులో రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా ఒక వర్గం ప్రజలను కించపరిచే వ్యాఖ్యలు చేసే ప్రమాదం ఉంది' అని జస్టిస్ భుయాన్ హెచ్చరించారు.

## అమ్మవారికి బోనం

# సమర్పించిన కందుల సంధ్యారాణి



**వాస్తవం, గోదావరిఖని, ఆగస్టు, 1**

గోదావరిఖని రమేష్‌నగర్‌లోని శ్రీ వాసవ్య విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో బోనాల శోభాయాత్ర నిర్వహించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారి జయజయ ధ్వానాల మధ్య నిర్వహించిన వేడుకలు భక్తిపారవశ్యాన్ని నింపాయి. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని అన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదా యమని పేర్కొన్నారు. బోనాలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా తెలంగాణ లోని ప్రతి ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కూడా చిన్నప్పటి నుంచే పరిచయం చేయడం ఎంతో అవసరమని అన్నారు. పాఠశా లల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవం, భక్తి, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాలయ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనాల పండుగ విశిష్టతను వివరించి, ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుల సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.